డీఎస్సీకి ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎస్సీ అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచిత వసతితోపాటు డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు డిడి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టీటీసీ లేదా బీఈడీ తో పాటు టెట్ లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతి తో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 26 వ తేదీ లోగా sscstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 8465035932, 9603167257, 9010895239 సంప్రదించాలని పేర్కొన్నారు.

జాతీయ జట్టుకు బీసీ గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు స్థానిక అవంతిపురంలోని మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కలకుంటి శివ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 9వ తేదీ కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయిలో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 22 నుంచి 26 వరకు పంజాబ్‌లోని సంగూర్‌లో జాతీయస్థాయి జూనియర్ బేస్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించబోతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల పి.ఈ.టిలు లావుడి మురారి, ప్రేమ్ చంద్ శివను అభినందించారు.

బీజేపీలో చేరడంలేదు

- ఖండించిన తేరా చిన్నపురెడ్డి
- బీఆర్ఎస్‌కు విధేయత చూపుతున్నతేరా..
- నల్గొండ ఎంపీ సీటు గెలుస్తామన్న కాన్ఫిడెన్స్ లో చిన్నపరెడ్డి
- కుటుంబ రాజకీయాలను ఖండిస్తున్నా :తేరా చిన్నపరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి నల్గొండ పార్లమెంటరీ నియోజక వర్గానికి బీజేపీ టికెట్ కోసం తాను మారుతున్నట్లు వస్తున్న పుకార్లను తోసిపుచ్చారు. నల్గొండ ఎంపీ స్థానానికి బీఆర్ఎస్ నుంచి అభ్యర్థిత్వం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నవతెలంగాణ తో ఆయన ఫోన్ లో మాట్లాడుతూ.. మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలు ఢిల్లీలో ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు అన్యాయమని, రాజకీయ ప్రేరేపితమని ఆయన ఖండించారు. తాను బీఆర్ఎస్ విధేయుడినని, బీఆర్ఎస్ నుంచి నల్గొండ ఎంపీ స్థానానికి తన అభ్యర్థిత్వాన్ని వారం రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని చెప్పారు. నల్గొండ జిల్లాలో కుటుంబ రాజకీయాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కుటుంబ రాజకీయాలను ప్రజలను శాసించబోతున్నారని అన్నారు. ఈ విషయాల గురించి ఆలోచించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ రాజకీయాల వల్ల ప్రమాదకరమైన ఫలితాలు వస్తున్నాయని, జిల్లాలో కుటుంబకేంద్రీకృత రాజకీయ నాయకులకు తగిన గుణపాఠం చెప్పేందుకు రాబోయే రాజకీయాల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. తాను అక్టోబర్ 30, 2008న టీడీపీలో చేరి, 2009లో నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశానని, తాను అప్పటి హోంమంత్రి కే జానారెడ్డిపై 6024 ఓట్ల తేడాతో ఓడిపోయానని చెప్పారు. 2014లో టీడీపీ-బీజేపీ (ఎన్‌డీఏ) బ్యానర్‌పై నల్గొండ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి 2,85,000 ఓట్లు సాధించి, తెలంగాణ విడిపోయి నప్పటికీకాంగ్రెస్ అభ్యర్థి తర్వాత రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఆయన పోటీ చేశారు.2015 డిసెంబరులో నల్గొండ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉన్న ఎంఎల్ సీ స్థానిక అధికారుల నియోజకవర్గం మరియు కాంగ్రెస్ చేతిలో ఓడిపోయింది. అతను మే 2019లో మాజీ (యునైటెడ్) నల్గొండ నియోజకవర్గంలో జరిగి ఎంఎల్ సీ స్థానిక అధికారుల నియోజకవర్గ ఎన్నికలలో కూడా పోటీ చేసి, కాంగ్రెస్ ని మంచి తేడాతో ఓడించి గెలుపొందారు. తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిపై ఆయన ఘనత వహించారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయి

- మహేంద్ర చింటూ ధాన్యం నాణ్యత లోపం కారణంగా ఇబ్బందులు
- నాణ్యత గల ధాన్యానికి ఎమ్మెస్పీ కంటే అదనపు ధర
- విలేకరుల సమావేశంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ,స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ లో వారిని కలిసిన విలేకరులతో మాట్లాడారు. సీజన్ ప్రారంభం నుంచి ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయని తెలిపారు ప్రతిరోజు 3,500 పైగా ధాన్యం ట్రాక్టర్లు మిల్లుల వద్దకు వస్తున్నాయని వచ్చిన ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు .ఇతర జిల్లాల ధాన్యంతో కలుపుకొని ప్రతిరోజు 5వేలకు పైగా ట్రాక్టర్లు ధాన్యం వస్తున్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున ధాన్యపు ట్రాక్టర్లు రావడం వల్ల మిల్లర్లకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అయినప్పటికీ ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 1.50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఇంకా 1.50 టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ప్రతి ఏడాది నాలుగు నుంచి ఐదు లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని, ఈసారి క్రాఫ్ లేని కారణంగా మూడు లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశామని ఆమేరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏడాది సీఎంఆర్ కింద 1.70 లక్షల టన్నుల ధాన్యం తీసుకుంటున్నామని రాబోయే సీజన్లో లక్ష టన్నుల ధాన్యం తీసుకున్నందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రధానంగా మహీంద్రా చింట్లు, కావేరి చింట్లు, హెచ్ఎంటి రకం వంటి సన్న రకం ధాన్యం వస్తున్నాయని తెలిపారు. మహేంద్ర చింటూ రకం ధాన్యం ఐఆర్64 ధాన్యానికి పోలికగా ఉన్నాయని ఇందులో పొడవు పొట్టి ధాన్యపు గింజలు ఉంటున్నాయన్నారు. అలాంటి ధాన్యాన్ని సెలన్ లో వేసి బియ్యంగా మార్చినప్పుడు ఆ బియ్యం ఉడకపెట్టినప్పుడు ముద్దగా, తెల్ల గంజిగా అన్నం తయారవుతుందని తెలిపారు. అలాంటి బియ్యం అమ్మకానికి పనికిరాని పరిస్థితి ఉందని దాని వల్ల ధాన్యం కొనే పరిస్థితి లేదన్నారు. కావేరి చింట్లు హెచ్ఎంటి వంటి సన్న రకం ధాన్యాన్ని 2450 కు పైగా ధర ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం ఎగుమతి కోసం ప్రభుత్వాలు అనుమతి ఇవ్వాలని, పెరిగి ధాన్యం ధర కూడా పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి, అధికారులకు, రైతులకు సహకరిస్తున్నామని చిన్నచిన్న సమస్యలుంటే వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు తప్పనిసరిగా చేస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు వారి వెంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, ఘంటా సంతోష్ రెడ్డి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడితండా, కొండమల్లేపల్లి గ్రామాలకు చెందినటువంటి పలువురు ఎంపీపీ మన కార్యాలయం నందు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ జిల్లా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీటీసీ జగన్ నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, మాడుగుల యాదగిరి, మధు నాయక్, మంగయ్య నాయక్, ఏర్కొండ రాము, నేనావత్ శంకర్ నాయక్, బాలు నాయక్, కొణిదల వెంకటయ్య, వసుకుల శ్రీను, జనార్ధన్, జబ్బు ఎల్లయ్య, అందుగుల మల్లేష్ ,కొణిదల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



చరిత్రను వక్రీకరించే రజాకార్ సినిమాను రద్దు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దామరచర్ల

చరిత్రను వక్రీకరించే విధంగా తీసిన రజాకార్ సినిమా రద్దు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ చిత్రం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలోనే కమ్యూనిస్టుల నేతృత్వంలో జరిగిన అతి పెద్ద తిరుగుబాటుని గుర్తు చేశారు. బీజేపీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయాలు లబ్ధి పొందే విధంగా ఈ సినిమా తీశారని పేర్కొన్నారు. హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించి ప్రస్తుత తరాలకు తప్పుడు సంకేతం ఇచ్చి ఈ చిత్రం నిర్మించిన దర్శకత్వం నిర్మాతలు బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారికి కొమ్ముకాస్తున్నారు. సినిమాను తక్షణమే రద్దుచేసి నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాపా నాయక్ దయానంద్ ఎర్ర నాయక్ కోటిరెడ్డి సుభాని గోపి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండాలి

- మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం చాలా గొప్పది
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందు ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించే వీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం గురువారం 500 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో అభినందన ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఏరియా హాస్పిటల్ లో రోగుల బంధువులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 రోజులుగా ప్రతిరోజు రోగులకు వారి బంధువులకు ఉచిత అల్పాహారం అందించడం అభినందనీయం అన్నారు. అనంతరం అతిధులతోపాటు నేత్రదానాలు చేసిన వారికి సన్మానించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. డైమండ్ ఐ బ్యాంకును సందర్శించి నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ పిఎంజెఎఫ్ తీగల మోహన్ రావు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ వి. శివ ప్రసాద్, డిస్టిక్ గవర్నర్ సురంపల్లి రాధాకృష్ణ, కె ఎస్ ప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్, మాశెట్టి శ్రీనివాస్, ఏచూరి భాగ్యలక్ష్మి, బి ఎమ్ నాయుడు, కోలసైదులు, యనగండ్ల లింగయ్య, బాబురావు, డాక్టర్ జె రాజు, మా శెట్టి గీత, సామ శ్రీనివాస్, మిట్టపల్లి విజయ, భాస్కరరావు, రాయపూడి జగన్మోహన్ రావు, సింగ్, రాంబాబు, శంకర్ నాయక్, గట్టు వెంకటేశ్వర్లు, గుండా రామారావు, నీలా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కోత విధించిన అమౌంట్‌ను చెల్లించాలి

- ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్‌లో అధ్యాపకుల ధర్నా



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా ఇంటర్మీడియేట్ మూల్యాంకనంలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు గత సంవత్సరం మూల్యాంకనంలో పాల్గొన్న లెక్చరర్స్ రెమ్యునరేషన్‌లో 20 శాతం కోత విదించి ఇంతవరకు చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ అధ్యాపకులు గురువారం నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు మాట్లాడుతూ గత ఏడాది వార్షిక, సప్లిమెంటరీ మూల్యాంకనంలో విధులు నిర్వహించిన లెక్చరర్స్ కు సమాచారం లేకుండా 20 శాతం కట్ చేసి ఇంతవరకు చెల్లించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఒకవైపు రెమ్యునరేషన్ పెంచాలని లెక్చరర్స్ డిమాండ్ చేస్తుంటే వారికి రావలసిన అమౌంట్ నుండి కోత విధించడం సరికాదన్నారు.కోత విదించిన 20 శాతం అమౌంట్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు గురుచరన్, రామ్ నరేష్ నేత, కార్తిక్, రమేష్, కృష్ణ,వెంకన్న, కరుణాకర్, జాని, కళ్యాణ్, శ్వేత,శమీమ్, రాజు, యాకన్న, లింగయ్య, శేఖర్, సతీష్, వీరన్న, వరలక్ష్మి,స్వప్న,రేణుక సైదులు తో పాటు ప్రభుత్వ ప్రైవేట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

నందికొండ చైర్‌పర్సన్‌గా అన్నపూర్ణ

వైస్ చైర్‌పర్సన్‌గా ఆదాసు నాగ రాణి ఫిక్స్

నవతెలంగాణ-నాగార్జునసాగర్





నందికొండ మున్సిపాలిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. నందికొండ మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవికి శుక్రవారం జరిగే ఎన్నికను ఏకగ్రీవం కానున్నాయి. నూతన చైర్‌పర్సన్‌గా 8వవార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, వైస్ పర్సన్‌గా ఆదాసు నాగరాణి ఎన్నుకొనున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఆది నుండి కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలోను అండగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన మోహన్ రావు కుమార్తె అన్నపూర్ణకు చైర్‌పర్సన్ పదవి కట్టబెట్టినట్లు సమాచారం. అన్నపూర్ణ తండ్రి 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావుకు నందికొండలో మంచి పట్టుంది. ఆపదలో ఉన్న శత్రువునైనా సహాయం చేసే వ్యక్తిగా మంచి పేరుంది. నందికొండ పరిధిలోని ప్రజలకు ఆయన సుపరిచితుడు. ఆపదలో ఉన్న వారికి కాదనకుండా తమకు తోచిన సాయం చేయడంలో తండ్రి మోహన్ రావు తో పాటు అన్నపూర్ణ ముందుంటారని స్థానిక ప్రజల నుండి వస్తున్న స్పందన.



లోక్ సభ ఎన్నికల పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నకిరేకల్ నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు , సెక్టర్ ఆఫీసర్లకు రాబోయే లోక్‌సభ ఎన్నికల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషన్ కలెక్టర్ టి. పూర్ణచంద్ర ఏఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సెక్టార్ ఆఫీసులకి తగు సూచనలు , విధుల గురించి తెలియజేశారు. ఎన్నికలు సజావుగా జరిగేటు వారి బాధ్యతల్ని నిర్వహించాలని ఆదేశించారు .ఈవీఎంలపై కూడా అవగాహన కల్పించారు. ఇద్దరు మాస్టర్ ట్రైనర్స్‌చే అధికారులకి ఎన్నికల సంబంధించిన పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతుని కండ్లు దానం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన సింగరి నరేష్ కండ్లను తల్లిదండ్రులు రాములు, యాదమ్మ దానం చేశారు. కేతెపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ధరణి ఆపరేటర్ గా పని చేస్తున్న నరేష్ బుధవారం సాయంత్రం సూర్యాపేట నుండి నకిరేకల్ కు వస్తుండగా నల్గొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నరేష్ బైక్ ను వెనుక నుండి ఢీకొట్టడంతో బస్సు వెనుక టైరు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. నరేష్ ఇతర శరీర భాగాలు దెబ్బతిన్న ముఖ భాగం మంచిగా ఉండటంతో తల్లిదండ్రులు కండ్లను దానం చేయాలని నిర్ణయించుకున్నారు. ఖమ్మంలో ఉన్న ఐ బ్యాంకును సంప్రదించగా, ఐ బ్యాంకు ఉద్యోగి నరేష్ కండ్ల సేకరించి తీసుకెళ్లారు. తన కుమారుడు మృతి చెందిన తన కండ్లు ప్రపంచాన్ని చూడాలన్న ఉద్దేశంతో దానం చేసినట్టు మృతుని తల్లిదండ్రులు తెలిపారు.

రూ.10 లక్షలు జప్తు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 సందర్భంగా గురువారం స్థానిక ఎస్ఐ నర్రా అంతిరెడ్డి , సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తి వద్ద రూ.10లక్షలు దొరికాయి. వాటిని జప్తు చేసినట్లు పేర్కొన్నారు.



మిర్యాలగూడలో 3.04 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ నాగార్జున ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలసి నంది పహాడ్ బైపాస్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక వ్యక్తి వద్ద రూ.3,04,327 పట్టుబడినవి ఆ డబ్బులకు సంబంధించిన సరైన పత్రాలు చూపించినందున అట్టి డబ్బులను సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కి తరలించనారు.

కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మెన్ ప్రకటించకపోవడం బాధాకరం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మెన్ ప్రకటించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 45 లక్షల జనాభా ఉన్న గౌడ కులస్తులను అవమానిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి రోజు తాటి చెట్టు పై పడి గౌడన్నలు మృతిచెందుతున్నారని, ఇటీవల ఒకేరోజు ముగ్గురు వృత్తిదారులు మృతిచెందారని తెలిపారు. వారికి తాత్కాలిక ఆర్థిక సాయాన్ని అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సబండ వర్గాలకు న్యాయం చేకూరుందని తెలిపారు. ప్రభుత్వం గౌడ కులస్తులను దృష్టిలో పెట్టుకొని వెంటనే కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్‌ను కేటాయించాలని కోరారు.

మృతదేహం బంధువులకు అప్పగింత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 20న గూడూరు గ్రామసమీపంలో లారీ ఢీ కొని మృతి చెందిన వృద్ధురాలి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దేవులపల్లి లక్ష్మమ్మ(65) కి సంతానం లేక రాంనగర్ బంధం వద్ద ఉన్న మేనకోడలు నిరసనమెట్ల మట్టమ్మ వద్ద ఉంటుంది. బుధవారం గూడూరు గ్రామంలో జరిగే పూజలో పాల్గొనేందుకు రోడ్డు దాటుతూ లారీ ఢీ కొని మరణించింది. గురువారం మృతిరాలి బంధువైన మట్టమ్మ గుర్తించగా మృతదేహాన్ని అప్పగించారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంటర్ మూల్యాంకనంలో ...


మొదటి ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంకనంలో తమకే మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంగం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన IPE-2024 వార్షిక పరీక్షల్లో అన్ని రకాల విధులను సమర్ధవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. అయినా కూడా ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ మూల్యాంకనంలో కేంద్రంలో బోర్డు నిబంధనల ప్రాధాన్యత క్రమంను పాటించకుండా, క్యాంపు అధికారి అయిన డీఐఈఓ మోడల్ స్కూల్లో పని చేస్తున్న టీచర్లకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ అధ్యాపకులమైన మాకు 1:1 ప్రాతిపదికన విధులను కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఇది BIE నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. మోడ స్కూల్ టీచర్లు ప్రస్తుతం పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న క్రమంలో వారి విధులను అక్కడ స్కూలల్లో నిర్వర్తించకుండా, పేపర్ మూల్యాంకన విధులలో పాల్గొంటున్నారని ఇదినిబంధనలకు విరుద్ధమని అన్నారు. రెగ్యులర్ అధ్యాపకులమైన తమకు మొదటి ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో అధ్యాపకులు పూర్ణచందర్, కె.వి వెంకటేశ్వర్లు, జిల్లా నరసింహ, జిల్లాల శ్రీనివాస్, రజనీకాంత్, తదితరులు ఉన్నారు.

బుద్ధవనం సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని గురువారం నలగొండ జిల్లా అటవీ శాఖ అధికారి పి రాజశేఖర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, స్థూప వనం, ధ్యానవనాన్ని సందర్శించిన అనంతరం మహాస్తూపాన్ని, దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను,చారిత్రక అంశాలను వివరించారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. ఆయన వెంట స్థానిక అటవీశాఖ అధికారులు ఉన్నారు.

ఐడీఏ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్



నవతెలంగాణ-సూర్యాపేట

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్ 2024-25 .సంవత్సరానికి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో ఈ మేరకు ప్రమాణ స్వీకారం చేశారు.. స్టేట్ ఐడీఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ నూతన కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా డాక్టర్ శివ సంతోష్ దేవరకొండ ప్రసంగించారు. కార్యదర్శిగా డాక్టర్ చిప్పలపల్లి అరుణ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ దేవరశెట్టి దినేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ కోదాడ ,తుంగతుర్తి, తిరుమలగిరి, ఇంకా పలు ప్రాంతాల నుంచి డెంటల్ డాక్టర్లు తమ కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక




నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సాముల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోతు వెంకటేష్, కోశాధికారిగా బానోతు సురేష్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా ఉదారియాదగిరి కమతం నాగార్జున గొట్టే ప్రశాంత్ వెంకటేష్ రాకేశులు ఎన్నికయ్యారు.

పల్లెల్లో దాహం కేకలు

- మొరాయించిన మిషన్ భగీరథ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-చివ్వేంల

మండలంలోని పలు గ్రామాల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తీవ్ర తాగునీటి సమస్య నెలకొన్న పట్టించుకునే వారే కరువయ్యారు. మిషన్ భగీరథ పథకం లో నీళ్లు అందించే పాలేరు జలాశయంలో నీటి నిల్వలు తగ్గుతుండడంతో వేసవికాలం కావడంతో గ్రామీణ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిందెడు నీటి కోసం దూర ప్రాంతాలకు క్యూ కడుతున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీరు అందకపోవడంతో సమీప బోర్ల నుంచి నీటిని వినియోగిస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే మంచినీటి ఎద్దడి తరుముకొస్తోంది. కొన్ని గ్రామాలలో ప్రస్తుతం మంచినీరు అందుతున్న ప్పటికీ అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య మొదలైంది. ప్రతి ఏటా వేసవిలో తాగునీటి సమస్య తలెత్తడం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆసమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టడం తంతుగా జరుగుతోంది. ఫలితంగా మార్చి నెల ప్రారంభమైందంటే చాలు వందలాది గ్రామాల్లో మంచినీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో బోరు బావులను ఆశ్రయిస్తున్నారు.

కష్టాలు తప్పడం లేదు..

ఎండలు తీవ్రం కావడం వల్ల భూగర్భజలాలు అడుగంటి ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. 'భగీరథ' నీరు రాక వివిధ గ్రామాల ప్రజలు చేతిపంపుల వద్ద నీటి కోసం తిప్పలు పడుతున్నారు.గ్రామాలలో సర్పంచులు వారి పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతోంది. స్థానిక ప్రజలు అధికారులకు తమ నీటి కష్టాలను చెప్పుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు.. కొన్ని గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్ళిపోతున్నారని,పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిధులు లేవనే సాకుతో గ్రామాలలోని సమస్యలను పరిష్కరించకుండా కార్యదర్శులు కాలయాపన చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలోని ప్రతి గ్రామంలో నీటి కష్టాలు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకుఅధికారుల చర్యలు శూన్యం
వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు విఫలం అయ్యారు. గతంలో ఏనాడు లేని విధంగా తీవ్రమైన కరువు పరిస్థితులురావడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. జలాశయాలు అడుగంటడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్లు, బావులు ఎండిపోయాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు అత్యధికంగా ఉండే చివ్వెంల మండలంలో త్రాగునీరు దొరకక మైళ్ళ దూరం మహిళలు వెళ్లవలసిన పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగాపర్యటించి మంచినీటి కొరత ఉన్న గ్రామాలలో అద్దె బోర్లు తీసుకొని మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి.



నీటి కష్టాలు లేకుండా చూడాలి :కొంగల సురేష్, అక్కల దేవి గూడెం



వేసవికాలంలో నీళ్లకు ఇబ్బంది లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి. నీళ్ల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి బోరు బావులను ఆశ్రయించకుండా ప్రజలకు నీటి అందించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలి.

నీటి సమస్య లేకుండా చేస్తాం : ఎంపీడీఓ సంతోష్

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండలంలోని నీటి సమస్యలున్న గ్రామాలను గుర్తించి గ్రామాల్లో నీటి కొరత లేకుండా , ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ పరిధిలోని బోర్ల తో పాటు, కిరాయికి బోర్లను తీసుకొని ప్రజలకు నీటి కొరత లేకుండా సరఫరా చేస్తాం.

ఎంసీసీని పకడ్బందీగా అమలుపర్చాలి

- సీజర్ చేసిన ప్రతి దానికి రసీదు అందించాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్ట్ లలో నిఘా పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు నిఘా ఉధృతం చేయాలన్నారు. వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర సామగ్రి ని కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న నగదు రూ.15.65 లక్షల రూపాయలు, 690 లీటర్ల మద్యం తో పాటు 27 మంది పై కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే 229 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ రూ.15.48 లక్షలు ఉంటుందని అలాగే రెడీ మేడ్ దుస్తులు విలువ రూ.21.45 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పట్టుబడిన నగదు, బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందచేస్తే పరిశీలన తదుపరి అందచేస్తామని తెలిపారు.

ఐటీఐ కళాశాల ఏర్పాటుకు రూ. 41.28 కోట్లు మంజూరు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్‌లో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు రూ.41.25 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాదు నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో సంబంధిత వివరాలు వెల్లడించారు. హుజూర్‌నగర్‌లో ప్రతి ఏడాది 110 మంది విద్యార్థులకు లాభం చేకూరేలా ఐటిఐ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఐటిఐలో పాత కోర్సులతో పాటు అదనంగా 5 రకాల కొత్త ట్రేడ్‌లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు విడుదల అయినట్లు తెలిపారు. ఫిట్టర్‌లో రెండు యూనిట్లలో 40 మంది విద్యార్థులకు, ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో 2 యూనిట్లలో 40 మంది, డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్ ట్రేడ్‌లో 2 యూనిట్లలో 40 మంది, డీజిల్ మెకానిక్ ట్రేడ్‌లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు రెండు సంవత్సరాల కోర్సులు ప్రవేశపెట్టిన ట్లు తెలిపారు. అదే విధంగా వెల్డర్ ట్రేడ్‌లో 2 యూనిట్లలో 30 మంది విద్యార్థులకు ఒక ఏడాది కోర్సు ఏర్పాటు చేశారు. ఈ ఐటిఐలో ప్రభుత్వం సివిల్ పనులు, యంత్రాంగం, పరికరాలు, ట్రైనర్లు, మానవ వనరుల ఏర్పాటు కోసం అత్యవసర వ్యయం కింద రూ.41.28 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ కోర్సుల కోసం 17 రెగ్యులర్ ఉద్యోగులను, 5 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ అవకాశాలను అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ చైతన్య స్కూలులో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాన్ని పెట్టడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్ష రాయటానికి మూడంతస్తుల ఎక్కి రావటం వల్ల విద్యార్థులు అలసట చెందుతారని ఇలాంటి పొరపాట్లు మళ్లీ చేయవద్దని ఇన్‌చార్జి డీఈఓ శైలజను ఆదేశించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని, సెల్ ఫోన్లు ఎవరు తీసుకొని రావద్దని సూచించారు. ఇంగ్లీష్ పరీక్షకు 179 మందికి గాను 179 మంది హాజరయ్యారని, చీఫ్ సూపరింటెండెంట్ తబిత కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంచార్జి ఎంఈఓ శైలజ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మునగాల

ఈ యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి పంటలను కొనుగోలు చేసేందుకు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరిపంటలు కోతలు మొదలై ధాన్యం చేతికొస్తుందన్నారు. అయినా ప్రభుత్వం ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేయకపోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వ విదానాల ఫలితంగా రైతాంగం నష్టాల పాలౌతున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. రైతులను మధ్య దళారీ లు దోచుకుంటుంన్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల కొనుగోలు బ్యానర్లు పెట్టాలని కోరారు. ఎన్నికల హామీ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, చింతకాయల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తాసిల్దార్ రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మద్దిరాల రోడ్డులో గల సర్వేనెంబర్114 ఏ లో ప్రభుత్వ భూమి పద్దెనిమిది గుంటలు ఉందని తెలిపారు. ఇట్టి భూమిని ఎవరైనా ఆక్రమించిన ఎడల సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు .ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమూద్ ఆలీ పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవకతవకలు

- గ్రామపంచాయతీలో రికార్డులు లేవు కొలతలు లేవు పనులన్నీ అసంపూర్తి
- బాధ్యుల నుంచి రికవరీ చేస్తామన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి మండలంలో 13వ విడత జాతీయ ఉపాధి హామీలో భారీ అవినీతి జరిగింది.ఈ మేరకు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా పూర్తిస్థాయిలో రికార్డులు, జిల్లా అధికారులు పరిశీలించారు.ఈ మేరకు సంతకాలు,చేయని పనులకు కూడా డబ్బులు చెల్లించినట్లు మొత్తంగా నాలుగు లక్షల 45,517 రూపాయల భారీ అవినీతి జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిఆర్‌డిఎ పి డి మధుసూదన్ రాజ్ తెలిపారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలో కొత్తగూడెం రూ. 7450, గానుగుబండ రూ. 6000, మానాపురం రూ. 6400, రావులపల్లి ఎక్స్ రోడ్ రూ.11000, సింగారం తండా రూ. 5700, గొట్టిపర్తి రూ. 4000, కాశీ తండాలో రూ. 9300, రామన్నగూడెంలో రూ. 8870, ఏనకుంట తండా రూ.12వేల 175,గుడితండ రూ.1000, సూర్యతండలో రూ.7000, బాపన్‌భాయ్ తండా రూ.4691, బండారామారం రూ.11194, మంచితండా రూ.78297, సంగం 29182, అన్నారం 8031, వెంపటి 2000, తూర్పుగూడెం 4000, వెలుగుపల్లి 20,356 ,కేశవపురం 39061, రావులపల్లి 24000, దేవుని గుట్టతండా 12253, తుంగతుర్తి మండల కేంద్రంలో అత్యధికంగా132903 రూపాయలు అవినీతి జరిగిందని తెలిపారు.మొత్తం మండలంలో రికవరీ4,45,517 రూపాయలు నమోదు చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శైలజ, ఎంపీడీవోలు శేషు, భీమ్ సింగ్ నాయక్,ఏపీఓ,టెక్నికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 200 రోజులు పని కల్పించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గురువారం కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడం, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారని అన్నారు. మండలంలోని దూపహాడ్ గ్రామంలో బిపిఎం లేకపోవడంతో లింగాల గ్రామానికి వెళ్లి ఉపాధి వేతనాలను కూలీలు తీసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే దూపహాడ్ గ్రామానికి ప్రత్యేకంగా బిపిఎంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు మంజుల, నీలిమ, కవిత, ఉపేంద్ర, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష



నవతెలంగాణ-చివ్వేంల

పదవ తరగతి వార్షిక పరీక్షలు గురువారం మూడవ రోజు ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది . చివ్వేంల మండల కేంద్రం తో పాటు, తిరుమలగిరి (జి)లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు.. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగనుండగా గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. చివ్వేంల జడ్పీహెచ్ఎస్ హైస్కూలు సెంటర్ లో 198 మంది విద్యార్థులు పరీక్ష రాశారు . అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమల గిరి (జి) లో 114 మంది విద్యార్థులకు గాను 111పరీక్ష రాశారు.ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. మొత్తం 312మంది విద్యార్థులకు గాను 309మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈఓ గోపాల్ రావు తెలిపారు..


టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని లేనిపక్షంలో పశువులు మరణించే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు 197 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ టీకా కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు సుష్మ, బుచ్చిబాబు, మహేష్ రైతులు ఫజల్ ఉద్దీన్, రాజు, వీరయ్య వెంకన్న శీను తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీఎస్పీ రవి



నవతెలంగాణ-అర్వపల్లి

ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును శాంతి యుతంగా వినియోగించుకోవాలని డీఎస్పీ రవి. అన్నారు. మండలంలోని జాజిరె డ్డిగూడెం, అర్వపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో గురువారం ఓటరు అవగాహన, చైతన్యం కార్యక్రమంలో భాగంగా సాయుధ బలగాలతో శాంతి కవాతును నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టినా, గ్రామాల్లో రాజకీయ పార్టీల మధ్య ఘర్షణలకు దారితీసేలా పోస్టులు పెట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరెడ్డి, అర్వపల్లి ఎస్ఐ ఎస్.కే.యాకూబ్, పీసీలు ఉమామహేష్, సతీష్,గోపయ్య, నాగరాజు,సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు కొట్టారు.. తీయడం మరిచారు....!

- రోడ్లపైనే చెట్ల కొమ్మలు,ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు
- సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట మున్సిపాలిటీలో టౌన్ వన్ టౌన్ 2 లో రాబోయే గాలి దుమారాలను వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చెట్లు గురువారం కొమ్మలను విద్యుత్ సిబ్బంది తొలగించారు. కానీ ఒకరి మీద ఒకరు సాకుతో రోడ్లపై పడి ఉన్న కొమ్మలను తీయకుండా మరిచారు.కొట్టిన చెట్ల కొమ్మలను గతంలో మునిసిపాలిటీ సిబ్బంది నే తొలగించేవారు.కాగా పెరిగిన వార్డులు దృష్ట్యా మున్సిపల్ సిబ్బందికి చెత్త వ్యర్థాలు క్లీన్ చేయడంలోనే సమయం లేదని చెప్తున్నట్లు సమాచారం.సూర్యాపేటలో విలీన గ్రామాలతో కలుపుకుని 48 వార్డులు ఏర్పడడంతో మున్సిపల్ సిబ్బంది కొరత వేధిస్తుంది .చెట్ల కొమ్మలను రోడ్డుపై వదిలి వేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికైనా కరెంటు సిబ్బంది అధికారులు స్పందించి చెట్ల కొమ్మలను రోడ్లపై నుండి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ముత్తయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రానికి చెందిన మంగళపెల్లి ముత్తయ్య తాను పనిచేస్తున్న ఆర్టీసీ బస్టాండులోనే గుండె నొప్పితో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎలాంటి జీతభత్యాలు లేకుండా గత 20 సంవత్సరాలుగా తుంగతుర్తి బస్టాండ్ లో పనిచేస్తూ ప్రయాణికులకు సహాయం చేసిన ముత్తయ్య కుటుంబానికి తన వంతు సాయం చేస్తానని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,పెండెం రాంమూర్తి, భువనగిరి పార్లమెంటు యువజన నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు రాంబాబు యాదవ్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, తదితరులు ఉన్నారు.

రైతాంగాన్ని మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దే

- జాలువారిన పంట పొలాలు నేడు మోడు వారడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే
- పంట నష్టం పై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇవ్వాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యపేటరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి రైతాంగాన్ని మోసం చేసిందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని యార్కారం,దుబ్బ తండ , రెఖ్యా నాయక్ తండాలో ఎండిన పొలాలను జగదీశ్‌రెడ్డి పరిశీలించారు. ఆయన రైతుల ఇబ్బందులను చూసి చలించి పోయారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ ఫేస్ 2 ద్వారా నీళ్లు ఇస్తామంటేనే పంటలు వేశారని, హామీ ఇచ్చి పంటలకు నీరు ఇవ్వకుండా కాంగ్రెస్ రైతాంగాన్ని మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నమ్మి ఒక్కో రైతు 25 నుండి 30 వేల పెట్టుబడి పెట్టి ఆగమయ్యారన్నారు. ప్రభుత్వం అవగాహన రాహిత్యం వల్ల రైతులు రోడ్డు న పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మొన్నటి వరకు జాలువారిన పంట పొలాలు నేడు మోడువారడానికి కారణం నూటికి నూరు శాతం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. పోరాడి సాధించిన తెలంగాణలో కేసీఆర్ రైతాంగాన్ని సస్యశ్యామలం చేస్తే మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందన్నారు.కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడానికి మూడు ఫిల్లర్ల కుంగుబాటుకు సంబంధం లేనప్పటికీ గత ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకు రైతాంగానికి నీళ్లు ఇవ్వడం లేదన్నారు .రైతుబంధు రాలేదని ప్రశ్నించిన రైతును మంత్రి చెప్పు తీసుకొని కొడతాననడం దుర్మార్గం అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతు తప్పిదం వల్ల ఒక్క మడి ఎండిపోతేనే నాన్న హంగామా చేసిన డిప్యూటీ సీఎం విక్రమార్క ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలు ఎండిపోతున్నప్పటికీ మంత్రులు కనీసం సమీక్ష చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న మొసలి కన్నీళ్లకు నిదర్శనమన్నారు. పంట నష్టం పై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి బిక్షం, వైస్ ఎంపీపీ రామస్వామి శ్రీనివాసరాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎల్కారం మాజీ సర్పంచ్ చింతలపాటి మధు మౌనిక, నాయకులు రైతులు పాల్గొన్నారు.

సత్తమ్మ మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని పుప్పాల గూడెం గ్రామంలో టీపీటీఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పుప్పాల వీరన్న మాతృమూర్తి పుప్పాల సత్యమ్మ మృతి చెందారు. గురువారం ఆమె భౌతికయానికి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుప్పాల సత్తెమ్మ అర్ధ రాత్రి వచ్చిన విప్లవ కారులకు అన్నం పెట్టి ఆదరించిదని ,ఆమె పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉందని అన్నారు. పుప్పాలగూడెం గ్రామానికి విప్లవో ద్యమ ఘన చరిత్ర ఉందని, ఈ గ్రామానికి చంద్ర పుల్లారెడ్డి నుండి పొట్ల రామ నరసయ్య లాంటి యోదను యోధులు కలియతిరిగిన ప్రాంతమని అన్నారు. ఈ అంత్యక్రియలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు సుభాన్ ,పూలన్,ముస్కు వెంకట్ రెడ్డి,రవి కుమార్ ,సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య,సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు,అరుణోదయ జిల్లా కార్యదర్శి కంచనపల్లి సైదులు,పార్టీ డివిజన్ నాయకులు జిలేరు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సి రెడ్డి, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు ఎస్ కె మైబెల్లి,అరుణోదయ జిల్లా నాయకులు బోల్క పవన్, తదితరులు పాల్గొన్నారు.



యువకుడు అనుమానాస్పదంగా మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన పట్టణ పరిధిలోని గుడిబండలో జాతీయ రహదారి 65పై గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదు నుండి వైజాగ్ వెళ్తున్న మహంకాళి సుధాకర్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో గుడిబండ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అయితే.. ద్విచక్ర వాహనం ముందు బాగం ధ్వంసమైందని, మృతుని కాలుకి మాత్రమే గాయం అయ్యిందని ఒంటిపై ఎటువంటి గాయాలు లేకపో వడంతో డాక్టర్లు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. మృతుడిది వైజాగ్‌సిటీ అని తెలుపుతున్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని టౌన్ పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు గురువారం పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ ఎం.సుభాశ్‌రెడ్డి, డైరెక్టర్ ఎం.శ్రావణి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమలోని జ్ఞానాన్ని వెలికితీస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన పీసీసీ ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నాగరిగారి ప్రీతంని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో జరిగిన అభినందన సభలో సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రసాదం స్వామివారి చిత్రపటం శాలువాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, గోపి శ్రీనివాస్, చిలుకా కిష్టయ్య,మల్లేష్, సోమన్న, ఊదరి శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, కుక్క బాల నరసింహ, సన్నాయిల రఘు, ఎనుతుల భాస్కర్ పాల్గొన్నారు.

దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ



నవతెలంగాణ-బీబీనగర్

దొంగల పట్ల గ్రామీణ, పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. గురువారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన గత మూడు నెలల కాల పరిధిలో జరిగిన క్రైమ్ వివరాలను వెల్లడించారు. భువనగిరి మండల నమత్ పల్లి గ్రామానికి చెందిన ఎల్లంలా మధు అనే యువకుడు సులువ పద్ధతిలో డబ్బులు సంపాదించడానికి దొంగతనాన్ని ఎంచుకొని ఒంటరి మహిళలు, వృద్ధ దంపతులపై దాడి చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 15న బస్వపురం గ్రామ శివారు ప్రాంతంలో రాత్రి 7 గంటల సమయంలో వృద్ధ దంపతులు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై వెళ్తుండగా వారిని ఎల్లంల మధు కొద్ది దూరం వెంబడించి మహిళ మెడలో నుంచి నాలుగు తులాల బంగారు గొలుసును అపరించుకుపోయాడు. దీంతో వృద్ధ దంపతులు పులి చంద్రకళ, రామచంద్రయ్యలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని భువనగిరి పోలీసులు దర్యాప్తు చేపట్టగా, గురువారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో రాయగిరి ప్రాంతంలో అనుమానాస్పదంగా బైకుపై తిరుగుతున్న ఎల్లంలా మధును పోలీసులు పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్ద ఒక సెల్ ఫోను, పల్సర్ బైక్, బంగారు పుస్తెలతాడు తాకట్టు పెట్టిన రసీదును పోలీసులు స్వాధీన పరచుకొని నిందితుడిని కోర్టు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

బైక్ దొంగ అరెస్టు.. కేవలం మూడు నెలల పరిధిలోనే 26 ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లిన దొంగను అరెస్ట్ చేసి కోర్టుమందు హాజరు పరిచినట్లు డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు. బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ మాధవ రెడ్డి కాలనీకి చెందిన కూతడి భానుచందర్ బైకు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. దీంతో ఇతను రాచకొండ కమిషనర్ పరిధిలో సుమారు 26 బైకులను అపహరించి పరాయి వ్యక్తులకు తక్కువ రూపాయలకు వాహనాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. కాగా ఇతనిపై కమిషనరేట్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు వివరించారు. కాగా బుధవారం రాత్రి బీబీనగర్ ఎస్సై రమేష్ తన సిబ్బందితో కలిసి కొండమడుగు మెట్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, భానుచందర్‌ను పట్టుకొని తాను తెచ్చిన బైక్ వివరాలు అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి అతనిని అరెస్ట్ చేసి విచారించగా అతను చేసిన దొంగతనాలు వెలుగులోకి వచ్చాయన్నారు. గురువారం నాడు అతనిని కోర్టుమందు హాజర్ పరచినట్లు తెలిపారు. అతనిపై పిడి యక్ట్ కింద కేసు నమోదు చేయనునట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై నెంబర్ ప్లేట్ లేకుండా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎసిపి రవికిరణ్ రెడ్డి, భువనగిరి రూరల్ సీఐ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ ఎస్ఐ. రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



ముగిసిన యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

- వైభవంగా అష్టోత్తర శతకటాభిషేకం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం అష్టోత్తర శతకటాభిషేకంతో ముగిసాయి. ఉదయం ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం అష్టోత్తర శతకటాభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీ నరసింహ వారి సన్నిధిలో అష్టోత్తర శతకటాభిషేకం మహెూత్సవం ఆగమశాస్త్ర రిత్య వేదమంత్ర ఉచ్చరణలతో చేపట్టారు. 108 కళాశాలతో ఆవాహన చేయబడిన సమస్థ తీర్థ రాజముల నదీనదంలో మధుర ఫలరాస పంచామృతాలతో శ్రీ స్వామివారి అమ్మవారి ఉత్సవమూర్తుల స్నాపన తిరుమన వేడుక ఎంతో వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం శృంగార డోలోత్సవాన్ని అర్చకులు చేపట్టారు. శృంగార డోలోత్సవంలో భాగంగా శ్రీమతి లక్ష్మణ దేవి బృందంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఏ భాస్కరరావు, ధర్మకర్త వి నరసింహమూర్తితో పాటు ఆలయ అధికారులు ఉద్యోగ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన శోభారాణి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, మంత్రి సీతక్కని, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. గురువారం తృతీయ భాష అంగ్లము పరీక్షకు మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 9,123కు గాను 9099 మంది, ప్రైవేటు వన్స ఫీల్డ్ విద్యార్థులు 16 గాను 15 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి తెలిపారు. విద్య శాఖ అధికారి ఐదు పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ 3 కేంద్రాలు ఫ్లయింగ్ స్క్వాడ్ 16 కేంద్రాలు తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారులు 9 పరీక్ష కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు.

కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి గకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

హైదరాబాద్ గాంధీభవన్‌లో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన నాగారిగారి ప్రీతంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాఈ హరిప్రసాద్, యాదగిరిగుట్ట మండలఎస్సీ సెల్ అధ్యక్షులు గోపి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సీనియర్ నాయకులు బూడిద భాస్కర్, యాదగిరిగుట్ట మండల నాయకులు సెంచు వినోద్, పరశురాం, జేరిపోతుల చంద్రయ్య, జాంగిర్, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



నవతెలంగాణ-మోత్కూర్

గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఒక్కో గ్రామ పంచాయతీలో నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ జీఓ ప్రకారం వేతనాలు ప్రతినెల చెల్లించాలని, కారొబార్, బిల్ కలెక్టర్ల ను, అర్హతను బట్టి, కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా, నియమిస్తూ, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రమేష్, చంద్రయ్య ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణ నిధులపై విచారణ చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట దేవాలయం పునర్నిర్మాణం కొరకు కేటాయించిన నిధులపై విచారణ జరపాలని, ఏళ్ల తరబడి దేవస్థానంలో ఉద్యోగాలు చేస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలని కోరుతూ సీపీఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావుకు గుట్టకు చెందిన సీపీఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. యాదగిరిగుట్టలో జరిగిన అవినీతి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విచారణ చేయించేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వా హయంలో 9 సంవత్సరాలు ఇక్కడే విధులు నిర్వహించిన ఈఓ గీతారెడ్డి సీనియర్ ఉద్యోగులు ఉన్నప్పటికీ జూనియర్లకు ప్రమోషన్ ఇచ్చిన విషయంలో విచారణ జరగాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ,బండి జంగమ్మ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి శ్రీధర్, కల్లేపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, గోరేటి రాములు, పేరబోయిన బంగారు రాజు పాల్గొన్నారు.

పట్టుబడిన నగదు, వస్తువుల విడుదలకు గ్రీవెన్స్ కమిటీ

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే



నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలలో పట్టుబడి స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వచ్చినందున జిల్లాలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీములు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న 50 వేల రూపాయలు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను జిల్లా కలక్టరేటు కార్యాలయం రెండవ ఫ్లోర్‌లోని 28వ రూమ్ నెంబరులో ఉన్న కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్‌చేసి డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం, ఇతర అవసరాలకు తీసుకెళ్లేవారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకునేందుకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీనెన్స్ కమిటీ కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డి సెల్ నెంబరు 9848156183 సంప్రదించాలని తెలిపారు.

మాయదారి రోగంతో ఎండిపోతున్న వరిచేలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆరుగాలం కష్టించిన రైతుకు కష్ట కాలం దాబురించింది. మంచి దిగుబడి కొరకు ఏరి కోరి విత్తనం తీసుకువచ్చి నారు పోసి, చంటిపిల్లను సాగినట్టు సాది, మండల వ్యాప్తంగా రైతుల వరి నాటు వేశారు. మంచిదిగుబడి కొరకు వరిచేలకు మీరు పెట్టి కావాల్సిన ఎరువులు పురుగు మందులు వేసి, రైతు కంటికి రెప్పలా కాపాడినప్పటికీ ముదురు తీసిన తర్వాత పొట్టకు రావాల్సిన దశలో గొలుసులు వేయకపోవడంతో రైతుల గోస వర్ణనాతీతం. సకాలంలో నీరు పెట్టినప్పటికీ వరిచేలు మాయదారి రోగం తెగులు వచ్చి ఎక్కడికక్కడ ఎండిపోతోంది. ఆలేరు పట్టణ రైతులతోపాటు పరిసర గ్రామాలల్లో సుమారు 11,300 ఎకరాల వరకు వరి సాగు చేశారు. కొంత మోతాదులో శాతం కూరగాయలు సాగు చేశారు. నాటు పెట్టి ముదురు తీసిన దశలో వరిచేలు బాగానే ఉన్నప్పటి, పొట్టకు వచ్చే దశలో క్రమక్రమంగా వరిచేలు వాడిపోతుంది. ప్రధానంగా రైతులు పంట మార్పిడి చేయకపోవడం ఒక కారణమని చెప్పవచ్చు. బదుర్వేటకు చెందిన రైతు తీపిరేడి మహేందర్రెడ్డి ఒక ఎకరం సాగు చేయగా 20 శాతం పైగా వరిచేలు పూర్తిగా వాడిపోయి ఉన్నట్లు చెప్పారు. సాయి గుడానికి చెందిన రైతు గ్యార సంపత్ కుమార్ మాట్లాడుతూ రెండున్నర ఎకరాలు సాగు చేయగా వరి చేలలో అగ్గి తెగులు, కాండం తొలిచే సులిపురుగు సోకి పంట నష్టానికి దారి తీస్తున్నట్టు చెప్పారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి దీప్తి దృష్టికి తీసుకువెళ్లగా నారు పోసినప్పటినుండే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఎకరాకు 24 మిల్లీలీటర్లు తీసుకొని 6 నుండి 8 ట్యాంకుల వరకు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయ పద్ధతులలో మార్పుకు శ్రీకారం చుట్టాలి రైతులు పూర్వపు వ్యవసాయ పద్ధతులు పెంచకపోవడంతో, పంట మార్పిడి చేయకపోవడంతో అతిగా పురుగు మందులు వాడడం కారణంగా, భూమి సారవంతం కోల్పోయి, మొత్తం నశించిపోయింది. భూమి సారవంతానికి పశువులు, గొర్రెలు మేకల ఎరువులు వాడాల్సి ఉంది. ఎరువులు,పురుగుమందుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు తయారు చేసుకొని గోమూత్రంతో వేపకషాయం

పాటతో మతోన్మాదాన్ని ఎండగడతాం

- ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సిర్పంగి శ్రీరాములు



నవతెలంగాణ-వలిగొండ

రానున్న సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజానాట్యమండలి కళాకారులమంతా పాటతో మతోన్మాదాన్ని ఎండగడతామని ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సిర్పంగి శ్రీరాములు అన్నారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కొమ్ము స్వామి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాదం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా కళలు అంతరించిపోయి కళాకారులు జీవన విధానాన్ని మరుగునపడి కూలి పనికి వ్యవసాయ పనికి వెళుతున్నారని వీరి పట్ల పాలక ప్రభుత్వాలు కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదాన్ని పాటతోనే ఎండగడతామని కళాకారులు కవులు మేధావులు అంతా ఒక్కటై మతోన్మాద బిజెపిని ప్రజల్లో పాట ద్వారా ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు వీరితోపాటు సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,పల్చం లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చామల పరామర్శ



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త నేవూరి మహిపాల్ రెడ్డి, ఇటీవల మృతిచెందగా గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మహిపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తల్లిదండ్రులు నేవూరి నర్సిరెడ్డి, మయమ్మలను ఓదార్చి మనోధర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, బీసు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్ రెడ్డి సంజీవ రెడ్డి, మొగుళ్ల వెంకట్ రెడ్డి, మలిపెద్ది శ్రీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల రాజు, మదూరి ప్రశాంత్ రెడ్డి, పంగ వెంకన్న, చిర్రగూడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని జానకిపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో బోనాల యాదగిరి భార్య లక్ష్మి(40) మృతి చెందగా గురువారం టీపీసీసీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి బోనాలలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొర్రి బాలమ్మ గ్రామ శాఖ అధ్యక్షుడు నన్ను బోతు సమ్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి, చేడే మహేందర్ మాజీ సర్పంచ్ జ్యోతి,అంబటి రవి, సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులూ కొప్పుల నిరంజన్ రెడ్డి, నిమ్మనగోటి జోజీ, పర్రేపాటి యుగంధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, బోనాల నగేశ్, సతీష్ రెడ్డి, మొర్రి శ్రీనివాస్, గద్దగొటి రవి లలిత, గూడేపు నాగరాజు, చెడే మహేందర్, సూరారం నవీన్, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

దేవతల కల్యాణ మహోత్సవంలో ధైద రవీందర్



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని జనంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి గంగభవాని, లింగమంతుల దేవతల కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధైద రవీందర్ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, జనంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలమల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సంఘం అధ్యక్షులు గోగు పద్మ వెంకన్న, రేఖ నరసింహ, రేఖ సైదులు, నాగేష్, బిక్షం, మల్లేష్, సైదులు, పాండు, యాదయ్య, తదిపరులు పాల్గొన్నారు.

'అమ్మాయిలను చదవనిద్దాం.. వారిని ఎదగనిద్దాం'



నవతెలంగాణ-తుర్కపల్లి

అమ్మాయిలను చదవనిద్దాం, వారిని ఎదగనిద్దామని జిల్లా మహిళా సాధికారత బృందం పిలునిచ్చింది. జిల్లా శిశు వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్-2 లో బేటి పడావో బేటి బచావో కార్యక్రమంలో బేటీ జన్మోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు బాలింతలకు చీరలు పుట్టిన ఆడబిడ్డలకు డ్రెస్సులు పంపిణీ చేశారు. అనంతరం పోషణ్ పక్వాడ మాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో తుర్కపల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయ రాణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు భార్గవి, మనీషా, అంగన్వాడీ టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, ఆడబిడ్డల తల్లులు మహిళలు శిరీష మానస చిగుర్ల రాజమ్మ రేణుక స్వప్న మమత ప్రేమలత మమత రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి చేస్తోంది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి చేస్తోందని మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కృంగదీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు డబ్బు, వనరుల కొరత కారణంగా కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని కోరుతూ బిజెపి రచ్చసృష్టిస్తుందని చెప్పారు. రాబోయే లోకసభ ఎలక్షన్ లో ప్రజలే బిజెపికి బుద్ధి చెప్తారని అన్నారు

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆ పార్టీ సమావేశం గురువారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలో అసలు గ్యారెంటీ భూమి పథకం మర్చిపోవడం జరిగిందని గుర్తు చేశారు. భూమి ఇటిస్థలాలు అనేది అర్హులైన పెద్దలకు ఇవ్వాలని, అదేవిధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోతు ప్రవీణ్, బొడ్డు ఆంజనేయులు, చౌడబోయిన పరశురాములు, పేరు పైలయ్య, జానపద నాగమణి ,పూలమ్మ ,లక్ష్మి, మహేశ్వరి ,పుష్పలత, విజయలక్ష్మి మౌనిక, రేణుక, జానకి, జాంగిర్చి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లవి అసత్య ప్రచారాలు : ఎమ్మెల్యే బీర్ల



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పాలన చూసి బిజెపి, బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బీసీలు తల దించుకునేలా ఈటల రాజెందర్ మాట్లాడుతున్నారని, మల్కాజిగిరిలో ఈటల గెలవడానికి బీజేపీ, బీఆర్ఎస్ తో చీకటి ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పై ఈటల రాజెందర్ చేసిన వాఖ్యలు వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈటల గెలవడానికి మల్కాజీ గిరిలో బీ ఆర్ ఎస్ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందని, ఈటల గెలుపుకోసం కెసిఆర్ తురుము ఖాన్ అంటూ పొగుడుతున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చేసింది బీజేపీ, బీఆర్ఎస్‌లు కాదా అని, ఫోన్ ట్యాపింగ్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను బీజేపీ, బీఆర్ఎస్ లు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు చౌక బారు రాజకీయాలు మానుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ లకు డిపాజిట్లు కూడా రావని, మత చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోందని తెలిపారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రవీందర్

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు బార్‌అసోసియేషన్ అధ్యక్షులుగా రెండోసారి సీనియర్ న్యాయవాది జూకంటి రవీందర్ ఎన్నికయ్యారు. గురువారం సీనియర్ న్యాయవాది పడాల శ్రీనివాస్ వివరాలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో రాజకీయంగా సేవలందిస్తూ దాదాపు నాలుగు దశాబ్దాల నుండీ భువనగిరి జిల్లా కోర్టులో న్యాయ సేవలను అందిస్తున్న జూకంటి రవీందర్ రెండోసారి ఎంపిక సంతోషకరమైన విషయం అన్నారు. ఆలేరులో జూకంటి కుటుంబంకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ఇటీవలి కాలంలో వల్లమల పెద్ద నర్సింహ మృతి చెందడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేసిన 5 వేల రూపాయలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పీసరి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంత ఎల్లగౌడ్ ,బిక్షపతి, కార్యదర్శి చిన్నం స్వామి, కందాటి సోమిరెడ్డి, అరూరు నరసింహ, వెంకటయ్య, అంజయ్య, బడక మహేష్, మచ్చగిరి, చాంద్ పాషా, లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కత్తెరలు బహూకరణ



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని పల్లివాడ గ్రామంలో ఎస్ఎసి సంస్థ ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యక్రమం కింద గత మూడు నెలలుగా కుట్టుమిషన్ నేర్చు కున్న మహిళలకు పిఎసిఎస్ డైరెక్టర్ కల్లూరి సైదమ్మ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ కత్తెర్లను బహూకరించారు. ఈ సందర్భంగా కల్లూరు నగేష్ దంపతులను మహిళలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎసి కుట్టు మిషన్ శిక్షణ టీచర్ నవ్య, పల్లివాడ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి, మాజీ వార్డు సభ్యులు బైకానీ నర్మద, నరసింహ, జనాపాల లక్ష్మణ్, గట్టు నరసింహ, కుట్టు మిషన్ శిక్షణ సభ్యులు నాంపల్లి ఉమారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నిఖిత, పూజ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోకారం గ్రామ మూసి పరివాహక ప్రాంతం నుండి బుధవారం రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న కర్నాటి శివశంకర్‌కు చెందిన లారీని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

నాడు కళకళలాడిన చెరువు.. నేడు వెలవెల

- ఘనమైన చరిత్ర కలిగిన వీర్లదేవి చెరువు
- అధికారుల పట్టింపులేక భారీగా పూడిన వైనం
- దాదాపు 200 ఎకరాల శిఖం భూమి ఆక్రమణ
- ఉపాధి కోల్పోయిన 600 మంది మత్స్యకారులు
- రిజర్వాయర్‌గా మార్చాలని ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-చిలుకూరు

ఘనమైన చరిత్రకలిగిన వీర్ల దేవి చెరువు.. అధికారుల, నాయకుల పట్టింపులేక నేడు వెలవెలలాడుతోంది. మండలంలోని బేతవోలు గ్రామంలో ఉన్న వీర్ల దేవి చెరువును కాకతీయుల కాలంలో 694 ఎకరాలలో పునఃనిర్మాణం చేశారు. 1952లో బేతవోలు గ్రామానికి చెందిన తడక మల్ల సీతారామచంద్రరావు చెరువుకు గ్రామ ప్రజల సహకారంతో కట్ట నిర్మాణం చేశారు. 1962 సంవత్సరంలో కేంద్రంలో ఉన్న జవహర్లాల్ నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వం వీర్ల దేవి చెరువుకు కొన్ని నిధులు ఇవ్వడం వలన చెరువు కట్టను బలిష్ఠంగా కట్టకు కొన్నిచోట్ల చెరువులో ఉన్న నీటిని సాగునీటి సౌకర్యార్థం కోసం తూములు ఏర్పాటు చేయడం జరిగినది. 1984వ సంవత్సరంలో హుజూర్నగర్ నియోజకవర్గానికి తీవ్రమైన త్రాగునీటి సమస్య రావడంతో వీర్ల దేవి చెరువు నుండి లిఫ్ట్ పేరుతో మోటార్లను ఏర్పాటు చేసి పెద్ద పైపుల ద్వారా పట్టణానికి ఆనాటి నుండి నేటి వరకు నీటిని అందిస్తున్నారు. ఈ చెరువు లోతు 20 నుండి 25 అడుగులు కాగా.. ప్రస్తుతం పూడిక తీయకపోవడంతో 8 అడుగుల నుండి10 అడుగుల వరకు మునిగిపోయినది. ఈ చెరువు కింద దాదాపు 30 గ్రామాలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తున్నది. 1500 ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నది. ఇటువంటి వీర్లదేవి చెరువుని బేతవోలు కొండాపురం మాధవ గూడెం గ్రామాలకు చెందిన కొంతమంది రైతులు చెరువు మునక పేరుతో దాదాపు 200 ఎకరాలను ఆక్రమించుకొని చెరువు మునగ పట్టాలు చేయించుకొని సేద్యం చేస్తున్నారు. అయినప్పటికీ వివిధ పార్టీలలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. బేతవోల్ కొండాపురం మాధవ గూడెం గ్రామాలకు చెందిన మత్స్య కార్మికుల సభ్యులు 600ల మంది జీవనోపాధి కొనసాగిస్తున్నారు. వీర్ల దేవి చెరువు సామర్థ్యం ఒక్క టీఎంసీ కాగా ప్రస్తుతం0.5 టీఎంసీలు మాత్రమే చెరువులో నీళ్లు ఉంటున్నాయి. 2014వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథ పథకం పేరుతో5 కోట్ల 22 లక్షలు మంజూరు కాగా తూముల కాలవలకు అలుగు నిర్మాణానికి చెరువు కట్టకు రాయి కట్టుబడి కి 6.5 మీటర్ల చెరువు కట్ట వెడల్పుకి చెరువు కట్ట ఎత్తు పెంచడానికి నిధులను నిర్మాణం చేయడం జరిగినది. వర్షాభావ పరిస్థితుల వలన వర్షాలు కురవకపోవడంతో వీర్ల దేవి చెరువు నిండకపోవడం వలన ఆయా గ్రామాలలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి ఏర్పడడమే కాకుండా బోర్లా బావుల ద్వారా వరి సేద్యం చేసిన రైతుల పంట పొలాలు నిలువున ఎండిపోవడం జరుగుతున్నది. ఇటువంటి వీర్ల దేవి చెరువును ప్రభుత్వం స్పందించి వెంటనే



మరమ్మతులను చేసి త్రాగు సాగు నీటి అవసరాలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు



వర్షాభావ పరిస్థితులలో వీర్ల దేవి చెరువు ఎండిపోవడంతో 600 మంది మత్స్య కార్మికులు రోడ్డున పడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

రిజర్వాయర్‌గా మార్చాలి: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు



వీర్ల దేవి చెరువును రిజర్వాయువుగా మార్చాలని వైయస్ రాజశేఖర్ రెడ్డికి, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మంత్రి తన్నీరు హరీష్ రావుకు పలుమార్లు వినతి పత్రాలు అందజేశాం. సూర్యాపేట జిల్లా కలెక్టర్, తాసిల్దార్‌కి వినతి పత్రాల ద్వారా తెలియ జేసి ధర్నాలు చేశాం. అయినా ఎవరూ స్పందించ లేదు నేటి నీటి శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళతాం.

ఏఈ మానస వివరణ..

వీర్ల దేవి చెరువు పరిధిలో ఉన్న ప్రజలు అందరూ రిజర్వాయర్‌గా మార్చాలని కోరుతున్నారు. ఈ విష యాన్ని పై స్థాయి అధికారులకు తెలియపరుస్తాను.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

- అప్రోచ్ కెనాల్ పనుల పూర్తి తో తాగునీరు సరఫరా
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి కలగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ గురువారం సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలకై నివేదిక అందించాలని సూచించారు. తాగునీరు సరఫరా అయ్యే పైపులు ఎవరైనా పగలకొట్టడం జరిగితే పరిశీలన చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అత్యవసర గ్రామాల్లో ట్యాంకర్స్ ద్వారా నీటి సరవరా చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. జీపీలు, మున్సిలల్ వార్డులలో ఆయా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఫోటోలు పెట్టాలని సూచించారు. పాలేరులో ఇంటెక్ వెల్ కి నీరు అందక పోవడం తో అప్రోచ్ కెనాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.శనివారం నాటికి తాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు. సూర్యాపేట నియోజక వర్గంలో ఆత్మకూరు (ఎస్), చివ్వేంల, సూర్యాపేట అలాగే కోదాడ నియోజక వర్గంలోని మోతె,తుంగతుర్తి నియోజక వర్గంలో జాజిరెడ్డి గూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తుంగతుర్తి అలాగే సూర్యాపేట మున్సిపాలిటీ లో 7 వార్డులలో మొత్తం 169 గ్రామ పంచాయతీలు అలాగే సూర్యాపేటలో విలీనం అయిన 24 మొత్తం 353 హాబీటెషన్ల కు శనివారం తాగునీటిని అందిచడం జరుగుతుందని ఆయా మండల, మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని కోరారు.పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని సెల్ ఫోన్ లను ఎక్కడ కూడా అనుమతించ వద్దని తహశీల్దార్లు, కమిషనర్లు, ఎంపీ ఓ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ లు,తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

'నాగర్‌కర్నూల్ టికెట్ సంపత్ కుమార్‌కు ఇవ్వాలి'



నవతెలంగాణ-భువనగిరి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మాదిగ ఓటర్లు అత్యధికంగా ఉన్నారని ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు సంపతన్న యువసేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు సీటును సంపత్ కుమార్ కు కేటాయిస్తే అఖండ విజయం సాధించడం జరుగుతుంది అని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కుమార్ కు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

స్పీకర్ అండ్ ట్రైనర్‌గా అర్హత



నవతెలంగాణ- భువనగిరి

మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరావు స్థాపించిన ఇంపాక్ట్ ఫౌండేషన్‌లో నిర్వాహకులు ఎక్స్యూటివ్ డైరెక్టర్లు మాధవి, రామచంద్రు ఆధ్వర్యంలో బీసీ గురుకుల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అనంతారం ప్రధాన చార్యులు పి. వెంకటేశ్వర్ రెడ్డి, సహచర అధ్యాపక బృందం 9 మంది ఒకేసారి ట్రెనింగ్ పొంది స్పీకర్ అండ్ ట్రెనర్‌గా సర్టిఫైడ్ పొందారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనకు సమాజం ఏమిచ్చిందని కాదు, మనం సమాజానికి ఏమిచ్చాము అనేది ముఖ్యం. కాబట్టి ప్రతినిత్యం ఈ పదిమంది మోటివేషన్ స్పీకర్స్ ఈ సమాజంలో ఎంతో మంది విద్యార్థులను ఉచితంగా తీర్చిదిద్దాలని మనసారా దీవించనన్నారు . స్పీకర్ అండ్ ట్రెనర్ గా సర్టిఫైడ్ అయినటువంటి ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాస్, రజిత, సుభాషిని, శ్రీవాణి, శ్రీలత, స్నేహలత, కవిత, వరలక్ష్మి లు మాట్లాడుతూ భవిష్యత్తులో మా వంతుగా ఉచితంగా ఎంతో మంది విద్యార్థుల మనోవికాస వృద్ధి కోసం, ఆత్మస్థైర్యం పెంపొందించడం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరిని అభినందిస్తూ పాఠశాల మిగతా ఉపాధ్యాయ బృందం కొనియాడారు.

ధర్నాకు తరలిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-నాంపల్లి

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ కమిషనర్ ఆఫీస్ ముందు గురువారం జరిగే ధర్నాకు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్లిన వారిలో ఆ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బనబోయిన వెంకటయ్య గాదెపాక మరియమ్మ గాదేపాక వైష్ణవి, యాదగిరి, స్వామి, జైపాల్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, ఎల్లయ్య, వెంకటయ్య, నాగరాజు, ఆంజనేయులు, రవితేజ, కృష్ణయ్య, జలంధర్, రాములమ్మ, పార్వతమ్మ, ఈరమ్మ, తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కేతపల్లి

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఉయ్యాల మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్ సింగిల్ విండో డైరెక్టర్ పలనాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్నాటి గోవర్ధన్ రెడ్డి, కత్తుల వీరయ్య, కంచు గట్ల మల్లేష్ మునగ లింగమూర్తి , రాచకొండ శ్రీనివాసు గౌడ్ ఉయ్యాల అంజయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ పై చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. టిఎస్ 07 యూకే 4456 నెంబరు గల లారీ డ్రైవర్ హైదరాబాద్ నుండి సూర్యాపేట వైపు వెళుతున్నది. నార్కట్ పల్లి గ్రామ శివారులోని నల్లగొండ చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎన్ హెచ్ 65 అవుట్ స్కర్ట్స్‌పై సుమారు 55 నుండి 60 సంవత్సరాల వయస్సు గల (బిచ్చగాడు) పాదచారిని ఢీ కొట్టింది .దీంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఇంగ్లీష్ పరీక్ష పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మండలం విద్యాధికారులు పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇంగ్లీష్ రోజు పరీక్షరోజు గురువారం జెడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో 240 మంది విద్యార్థుకు ఇద్దరు ఆబ్సెంట్,న్యూకిడ్స్ ఉన్నత పాఠశాల లో 169 మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారు. మొత్తం 409 మంది విద్యార్థులకు గాను 407 మంది హాజరు కాగా ఇద్దరు ఆబ్సెంట్ అయ్యారు.



నరేష్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన సింగరి నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం ఆయన మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని తల్లిదండ్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



అవినీతి జరిగినట్లు రుజువైతే చర్యలు తప్పవు

- మత్స్య పారిశ్రామిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం

వలిగొండరూరల్:మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో అవినీతి జరిగినట్లు రుజువైతే చర్యలు తప్పవని మత్స్య పారిశ్రామిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం అన్నారు. మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అవినీతి చేసినట్లు సంఘం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పరిధిలోని మత్స్య సహకార సంఘం భవన ఆవరణలో మత్స్య పారిశ్రామిక అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం గురువారం విచారణ చేపట్టి మాట్లాడారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని విచారణలో అవినీతి జరిగినట్లు రుజువైతే అవినీతి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణ సందర్భంగా సంఘం సభ్యులు గత పది సంవత్సరాల నుండి సంఘంలో ఎలాంటి లావాదేవీలు చూపించలేదని, సంఘం మాత్రం లక్షల్లో అప్పులు ఉన్నట్లు చూపిస్తూ అవినీతి చేస్తున్నట్లు వివరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగరావు, రవి నాయక్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, కలువల లింగస్వామి, నిమ్మల శేఖర్, గుర్రాల రాములు, చెవ్వ మధు, మారబోయిన పరుశురాం, మారబోయిన అంజయ్య, మారబోయిన జనార్ధన్, చెవ్వ పవన్, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన మల్లేష్, నిమ్మల నవీన్, ముదిరాజు కుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంతంగి పెద్దమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపు

నవతెలంగాణ-మోతే

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బుర్కా చర్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ సంతాప సభలో ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఆ తర్వాత సీపీఐ(ఎం) వైపు వచ్చి కడదాకా పేద ప్రజల పక్షాన పని చేశారని అన్నారు. శత్రువులు అనేక ఇబ్బందులు గురిచేసిన తన భర్త పంతంగి సాయిలుకు అండగా ఉందన్నారు. ఆమె కుమారులు సైతం నేటి వరకు పార్టీ రాజకీయాల్లో పనిచేస్తూ తల్లిదండ్రుల ఆశలను కొనసాగిస్తున్నారని అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం, సీపీఐ(ఎం) గ్రామ నాయకురాలు జెర్రీపోతుల లక్ష్మమ్మ, వాడగల సామ్రాజ్యం, మరియమ్మ, వెంకటమ్మ, పుల్లమ్మ, రాములమ్మ,పంతంగి పెద్దమ్మ కుటుంబ సభ్యులు పంతంగి నరసయ్య, గోపాల్, లింగమ్మ, పంతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీడబ్ల్యూఓ ఓటర్లను గుర్తించి దరఖాస్తులు ఇవ్వాలి



- ఆర్డీఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

85 ఏండ్లు దాటిన పీడబ్ల్యూఓ ఓటర్లను గుర్తించి వారికి దరఖాస్తులు అందించి ఇంటి వద్దనే ఓటు వేసేలా దరఖాస్తులు చేయించాలని ఆర్డీఓ శ్రీనివాసరావు కోరారు. గురువారం స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల (264) పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 85 సంవత్సరాల వయసు దాటిన ఓటర్ల వివరాలు సి డబ్ల్యూఓ యొక్క వివరాలు అందజేశారు. వారికి ఫారం-12డి దరఖాస్తులు జారీ చేశారు. దరఖాస్తులు సంబంధిత ఓటర్లకు పంపిణి చేసి వారి నుండి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తులు స్వీకరించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రూట్ సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు , డిటి (ఎన్నికలు), సీనియర్ అసిస్టెంట్ (ఎన్నికలు), మండలాల గీర్దావర్లు, సీనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీరు అందక, చేతి పంపులు పనిచేయక, వర్షాలు కురవక నీటి కొరత ఏర్పడిందని, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. చీదెళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో తండాలలో త్రాగునీరు దొరక్క ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వము పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గృహాల పైనుండి 11 కేవి విద్యుత్ వైర్ వెళ్తుందని దాని తొలగించాలని గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీఓ దొడ్డి నరేష్, సూపరిడేటెడ్ బాణాల శ్రీనివాస్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్, ఏపీవో రవి, టిఎస్ఎస్పీడిసిఎల్ ఏఈ పావని, ఇంచార్జి వెటర్నరీ డాక్టర్ యర్రంశెట్టి కిరణ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ రవి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీబీనగర్ జెడ్పీటీసీ



నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ జెడ్పీటీసీ గోళి ప్రణిత పింగళ్ రెడ్డి దంపతులు గురువారం తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కమార్ రెడ్డి నివాసం వద్ద ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, జమిలపెట్ మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజ్, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండీ అక్బర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్ గౌడ్, మంగ అశోక్, కాసుల సత్యనారాయణ గౌడ్, నేరలపల్లి ఆంజనేయులు శర్మ, పింగళి అన్న సేవాదళ్ గౌరవాధ్యక్షులు కాసుల రఘుగౌడు, అధ్యక్షులు ఎండి మోయిన్, ఎలుగుల నరేందర్, నరసింహారెడ్డి, ఓవల్దాస్ వీరేశం, బండల ప్రసాద్, వీరి తోపాటు కార్యకర్తలు చేరినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు పోట్టోళ్ళ శ్యామ్ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, బెండ ప్రవీణ్, వాసుదెవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

లింగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని పోతినేనిపల్లె గ్రామానికి చెందిన ఆవుల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి దూదిమెట్ల సత్తయ్య మాజీ సర్పంచ్ పుల్లెం ల అచ్చాలు కాంగ్రెస్ నాయకులు బండ సాగర్ రెడ్డి గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.



నేడు టాప్రా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు నేడు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు యూటీఎఫ్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారు ఉచిత కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డు పై, ఆరోగ్యశ్రీ కార్డు పై ఇతర వ్యక్తులకు కూడా ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ముగిసిన శీతాకాల ప్రత్యేక శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని యాద్గారిపల్లి గ్రామంలో వారం రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక శీతాకాలం శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత వారంరోజులుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ ఈ. రామిరెడ్డి,, ఫిజికల్ డైరెక్టర్ పి ఫ్రాన్సిస్, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ జి నరేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంఛార్జి శైలజ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు. యమ్ వెంకటేశ్వర్లు,చారి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

సందిగ్ధంలో వట్టే జానయ్య యాదవ్

- కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్న సన్నిహితులు
- బీజేపీ కండువా కప్పేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం
- ప్రజల నిర్ణయమే శిరోధార్యం... జానయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

లోక్ సభ ఎన్నికల వేళ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీ నాయకులు, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ పరిస్థితి సందిగ్ధంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని రాజకీయంగా విభేదించి బయటికి వచ్చిన జానయ్య బీఎస్పీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెల్సిందే. కాగా ప్రవీణ్ కుమార్ నిర్ణయంతో జానయ్య రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల సమయంలో తీవ్రంగా విమర్శలు చేసిన పార్టీలోనే ప్రవీణ్ కుమార్ చేరడం పట్ల జానయ్య కలత చెందినట్లు తెలిసింది. బీఎస్పీ లో బహుజన వాదం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన జానయ్య ప్రస్తుతం ఏ దారి ఎంచుకుంటారనే చర్చ సాగుతోంది. ఇదిలావుండగా కొన్ని రోజులు రాజకీయంగా స్తబ్ధత గా ఉన్న జానయ్య ఇటీవలే మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మానం సమయంలో బీఆర్ఎస్ తిరుగుబాటు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలిప్ రెడ్డి కి మద్దతు తెలిపిన విషయం తెల్సిందే. అనంతరం అవిశ్వాసం వీగి పోవడంతో అసంతృప్త కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాగా వట్టే జానయ్యతో పాటు బీఎస్పీ కౌన్సిలర్లు రేణుక, అన్నేపర్తి రాజేష్, గండూరి పావని కృపాకర్‌లు మాత్రం కాంగ్రెస్ లో చేరలేదు. ఇందులో భాగంగానే నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో జానయ్యకు ఉన్న సంబంధాలు,స్నేహితం రీత్యా ఆయన్ని పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో దాదాపుగా 80 శాతం వరకు ప్రతి ఒక్కరితో స్నేహ సంబంధాలు కలిగిన జానయ్య రాకను స్థానిక కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించడం లేదని ప్రచారం నెలకొంది. ఇదిలావుండగా బీజేపీలోని కొందరు అగ్ర నాయకులు జానయ్య ను పార్టీలో చేర్చుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో జానయ్య లాంటి బలమైన బీసీ నాయకుడిని పార్టీలో చేర్చుకుంటే లబ్ధి పొందవచ్చని బీజేపీ నాయకత్వం యోచిస్తోంది.ఇందులో భాగంగా ఇప్పటికే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్,బూర నర్సయ్య గౌడ్,సైదిరెడ్డి తదితరులు జానయ్య తో చర్చించినట్లు సమాచారం.కాగా జానయ్య మాత్రం ఇంకా ఎటు తేల్చుకోలేకపోతున్నట్లు తెలిసింది. ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుతానికి జానయ్య మాత్రం న్యూట్రల్ గా వున్నారు. ఇక తన రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ లేక బీజేపీ పార్టీల్లో ఆయన చేరుతారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. ఇరు పార్టీల నుండి వస్తున్న వత్తిళ్ల నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తు ను ప్రజలే నిర్ణయిస్తారని జానయ్య పేర్కొంటున్నారు.హాట్ హాట్‌గా మారిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరి జానయ్య ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతారో వేచి చూడాలి.





వాటర్ ఫిల్టర్ బహూకరణ

నవతెలంగాణ - చండూరు

గట్టుపల్, చండూరు, మర్రిగూడ మండలాలలో ఉన్న పాఠశాలలకు దివిస్ టీం మెంబెర్స్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్లను బహూకరించారు. మండలంలోని తేరట్‌పల్లి పాఠశాలకు 100 లీటర్ ఫర్ అవర్ ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్‌నాయక్ మాట్లాడుతూ దివీస్ ల్యాబో రేటరీస్ లిమిటెడ్ లింగోజిగూడెం,చౌటుప్పల్ డాక్టర్ మురళి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సధాకర్ రెడ్డి, , ఉపాధ్యాయులు నరసింహ, రాణి, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు,యువకులు కట్ట నాగరాజు, కట్ట శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం తిప్పర్తి మండల పరిధిలో అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. తిప్పర్తి ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చెరుకుపల్లి శ్రీకాంత్ (28) తిప్పర్తి పోలీస్ స్టేషన్లో నాలుగు సంవత్సరాలుగా తాత్కాలిక డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం అతనికి ఉన్న అనారోగ్య సమస్యతో చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై తిప్పర్తి నుండి నల్గొండ వెళ్తున్నాడు. అనిశెట్టి దుప్పలపల్లి సమీపంలో ఉన్న కెఆర్ఆర్ ఫంక్షన్ హాల్ క్రాస్ చేసే క్రమంలో వెనకాలే మిర్యాలగూడ వైపు నుండి హైదరాబాదుకు వెళుతున్న నాగాలాండ్‌కు చెందిన Nl 01 AH 2987 నెంబర్ గల లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మృతుని తలకు తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్నాం. ప్రమాదానికి కారణమైన లారిని సీజ్ చేసి డ్రైవర్ రిజ్వాన్ పై కేసు నమోదు చేశాము. మృతునుకి భార్య సుమలత ఉన్నారు. మృతుడు తల్లి చెరుకుపల్లి లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.

సాంకేతికతతో కూలీల కొరతకు నివారణ

- పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురామరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతులు పంటల సాగులో వైవిధ్యత, యాంత్రీకరణలో దృష్టి సారించి కూలీల కొరత, రాష్ట్రానికి అవసరమైన పంటల కొరత తగ్గించే దిశగా పంటలు సాగు చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధనా, విస్తరణ సలహా సంఘరెండు రోజుల సమావేశా కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి ,విస్తరణ సంచాలకులు డా.వి. సుధారాణి మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ మండలంలో 25శాతానికి పైచిలుకు రైతులు నేరుగా విశ్వవిద్యాలయం నుండి విస్తరణ సేవలను పొందుతున్నారని, అదేవిధంగా పరిశోధనలో నిరూపించబడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు క్షేత్రస్థాయిలో అందించేందుకు ప్రదర్శనలను నిర్వహించి వాటి ఫలాలను రైతులు పొందే విధంగా రాబోయే కాలంలో విస్తరణ కార్యక్రమాలను రూపొందించాలని శాస్త్రవేత్తలను, విస్తరణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్లు డా.భరత్ భూషణ్ రావు, అనిల్ కుమార్, లక్ష్మణ్, కె.వి.కె. పాలెం, కంపాసాగర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ప్రభాకర్ రెడ్డి, సుల్తాన్, శ్రీనివాస్, దక్షిణ తెలంగాణ మండల శాస్త్ర వేత్తలు, రైతులు, ఎన్జీవోలు, పరిశోధన విస్తరణ సలహా సంఘ సభ్యులు లావణ్య, రమణారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





68 బస్తాల పీడీఎస్ రైస్ పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని ధనలక్ష్మి రైస్ మిల్‌లో గురువారం 68 బస్తాలు పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై నర్రా అంతిరెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మిల్లుపై దాడులు నిర్వహించి 68బస్తాల బియ్యం సుమారు 30 క్వింటాళ్లు పట్టుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

కిరాయికి తరగతిగది

నవతెలంగాణ-దేవరకొండ



మండలంలో చింత బావి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో తరగతిగదిని కిరాయి ఇచ్చారని యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ సొబన్ ఆరోపించారు. ఒకే తరగతి గది ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందిలకు గురై పాఠశాలకు వెళ్లేని పరిస్థితి నెలకొందన్నారు. గురువారం యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. పాఠశాలను కిరాయికి ఎందుకు ఇచ్చారని ప్రధాన ఉపాధ్యాయుడిని ప్రశ్నించగా గ్రామసర్పంచ్ గ్రామంలో రోడ్డు వేస్తున్న సందర్భంలో అక్కడ పని చేస్తున్నటువంటి కూలీలకు ప్రాథమిక పాఠశాల తరగతి గదిని ఇచ్చారని తెలిపారు. బడిని కిరాయి కొట్టుగా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

యువత ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎస్సార్ ఫుడ్ కోర్ట్ స్టాల్ ను ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పై చదువులు చదువుతూనే ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా తమకు తోచిన ఏదో ఒక స్వయం ఉపాధి పని ఎంచుకోవడం ద్వారా వారి కుటుంబం ఆర్థికంగా బలపడడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, మాడుగుల యాదగిరి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ , మంగ్యా నాయక్, ఏ కుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారంతోనే ఆరోగ్యం :సీడీపీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోషకాహారంతోని ఆరోగ్యంగా ఉండవచ్చని సీడీపీఓ మమత అన్నారు. గురువారం పట్టణంలోని ఇస్లాంపురం సెక్టార్లు అంగన్వాడి కేంద్రాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమతా, సూపర్వైజర్ మాధవి అంగన్వాడీ టీచర్లు లక్ష్మి పద్మజాదేవి, షహీన్, యాదమ్మ, రషీద, పద్మ, ఝాన్సీ, సరిత,, శ్రీదేవి ఆయాలు వెంకటమ్మ నాగమణి వార్డులోని గర్భిణీలు బాలింతలు తల్లులు గర్భిణీల భర్తలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఐసీడీఎస్ నకిరేకల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం అవగాహన కార్యక్రమం పూర్వ విద్యా విధానం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాసీడీపీఓ అగా అసరా అంజుమ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలతో పౌష్టికాహారం పొందడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరిత అంజలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కరాటేలో శిక్షణ పొందాలి

నవతెలంగాణ-నిడమనూరు

ప్రతి ఒక్కరూ కరాటేలో శిక్షణ పొందాలని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నర్సింహ అన్నారు. ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్వర్యంలో గత మూడు రోజులుగా మండల కేంద్రం లోని కస్తుర్బా గాంధీ పాటశాలలో నడుస్తున్న ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. నేటి సమాజంలో రోజు రోజుకి మహిళల పై జరుగుతున్న దాడులు అకృత్యాలను ఎదురుకోవకంటే ఒక్క కరాటే నేర్చుకోవడం ద్వారానే సాధ్యమన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా అత్మ విశ్వాసం కలిగి దైర్యంగా ఉంటారని పేర్కొన్నారు. అన్నతరం మూడురోజులు గా విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ అందించిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మ, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ మండల అద్యక్షుడు గొల్లపల్లి అఖిల్, పిడి నాగలక్ష్మి తదితులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో ఆగ్రహం

పరిశుభ్రతపై సిబ్బందికు మందలింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి మొత్తం కలియతిరిగి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 9 గంటల వరకు డ్యూటీ డాక్టర్ అందుబాటు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్‌లో పరిశుభ్రతపై చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రత లేకపోవడంతో సిబ్బందిని మందలించారు. పేదలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని పెద్ద సేవలు అందించిన పట్ల వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యంచటం సరైనది కాదని హెచ్చరించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విధుల పట్ల వైద్యులు నిర్వహించవద్దని హెచ్చరించారు.సమయపాలన పాటించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంపెల్లి నాగరాజు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పందుల రాములు గౌడ్ గురువారం బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.బూర నర్సయ్య గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు యాసం అమరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేంద్ర నాయక్,సీఎం యాదయ్య,గ్యార గోపాల్,శ్రీనివాసరావు,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.